# N - 6

## DISTRICT COMMON EXAMINATION BOARD

## సంగ్రహణాత్మక మదింపు - 1 - 2015 - 2016

### సాంఘిక శాస్త్రం

(తెలుగు మీడియం)

తరగతి : 6వ (మార్కులు : 100) సమయం : $2\frac{1}{2}$ గం॥

| విద్యా ప్రమాణాలు | I విషయావగాహన | II పాఠ్యాంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం | III సమాచార నైపుణ్యాలు | IV సమకాలీన సామాజిక అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించడం | V పట నైపుణ్యాలు | VI ప్రశంస, సున్నితత్వం | మొత్తం | అంతర్గత మూల్యాంకనం | మొత్తం మార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల క్రమ సంఖ్య | 1 - 21 | 22 | 23, 24 | 25 | 26, 27 | 28 | 28 | | |
| కేటాయించిన మార్కులు | 30 | 5 | 15 | 5 | 15 | 10 | 80 | 20 | 100 |
| పొందిన మార్కులు | | | | | | | | | |
| గ్రేడు | | | | | | | | | |

విద్యార్థి పేరు :.................................................. క్రమ సంఖ్య : ..................................

## I. విషయావగాహన: (30 మార్కులు)

**A)** ఈ క్రింది ప్రశ్నలలో ఏదేని ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయుము. **10**

1. మీరు నివసించే ప్రాంతంలో పంచాయితీ ఉందా ? మీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పెద్దల తోటి పంచాయితీ పని గురించి చర్చించండి.

(లేదా)

2. తన గ్రామం నుంచి తన యజమాని అయిన గృహపతితో పాటలీ పుత్ర పట్టణానికి ప్రయాణం చేసిన బానిసను ఊహించి మీకిష్టమైన రీతిలో వ్రాయండి.

**B)** ఈ క్రింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులివ్వండి. **2 x 5 = 10**

3. ప్రస్తుతం ప్రభుత్వం వృత్తి పనులవారి మీద ఏ విధంగా పన్నులు వేస్తోంది ? మహా జనపదాలలోని పన్నుల విధానం, ఇదీ ఒకటేనా ?
4. ఇతర కులాలకు చెందిన వ్యక్తిని గొండు పంచాయితీలో గ్రామ పెద్దగా అంగీకరిస్తారా ? వివరించండి.
5. మాన చిత్రాల తయారీలో చిహ్నాల ఆవశ్యకతను వివరింపుము.
6. అక్షాంశాలు, రేఖాంశాలు వలన ఉపయోగాలు ఏవి ?

**C)** ఈ క్రింది వానిలో అన్ని ప్రశ్నలకు జవాబులివ్వండి. **5 x 1 = 5**

7. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పీఠభూమి పేరు ఏమిటి ?
8. 'గ్లోబు' అనగా నేమి ?

[ Turn Over

9. "పట్లా" అనగా ఎవరు ?

10. "పంచ్" అనగా నేమి ?

11. 'గణ' అనగా ఏమిటి ?

**D) ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాన్ని గుర్తించి, బ్రాకెట్లలో గుర్తించండి.** **$10 \times \frac{1}{2} = 5$**

12. 'కోసల' ప్రస్తుతం ఈ ప్రాంతంలో కలదు ________ [ ]
   A) న్యూఢిల్లీ B) కలకత్తా C) అవధీ D) కాశ్మీర్

13. మగధ ________ నదికి రెండు వైపులా విస్తరించింది. [ ]
   A) కృష్ణా B) గంగా C) బ్రహ్మపుత్ర D) పెన్నా

14. భూమి మీద ఎక్కువ భాగం వేటితో ఆవరించి యున్నది. [ ]
   A) ఇసుక B) నేల C) సముద్రాలు D) కొండలు

15. భూమి చాలా శక్తివంతమైన ________ [ ]
   A) అయస్కాంతము B) వాహనము
   C) నక్షత్రము D) కొండ

16. మొత్తం ఖండముల సంఖ్య ________ [ ]
   A) 8 B) 7 C) 6 D) 5

17. మంచుచే గడ్డకట్టియున్న మహాసముద్రం ________ [ ]
   A) పసిఫిక్ B) అట్లాంటిక్
   C) ఆర్కిటిక్ D) హిందూ మహాసముద్రం

18. భారతదేశం ________ ఖండంలో ఉన్నది. [ ]
   A) ఆఫ్రికా B) ఆసియా C) ఐరోపా D) ఆస్ట్రేలియా

19. ఆది మానవులు పనిముట్లను వేనితో తయారు చేసినారు [ ]
   A) రాళ్ళు B) ఎముకలు C) కొయ్య D) ఇనుము

20. గిరిజన తెగల వారు ________ ని పూజిస్తారు. [ ]
   A) చెట్లు, జంతువులు B) దేవుళ్ళు
   C) కొండలు D) భూమి

21. పెనమకూరుకు దగ్గరలో ఉన్న నది ఏది [ ]
   A) కృష్ణానది B) గోదావరి C) కావేరి D) గంగానది

**II. <u>ఇచ్చిన అంశాన్ని చదివి, అర్థం చేసుకొని, వ్యాఖ్యానించడం :</u> (5 మార్కులు)**

22. ఈ క్రింది పేరాను చదివి, ఆ క్రింది ప్రశ్నకు సమాధానం వ్రాయండి.

వేరు వేరు రకాల సమాజాలను తెగలుగా పిలుస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో చెంచులు, కొండరెడ్లు, గోండ్లు, కోయలు, యానాదులు, సవరలు మొదలైన గిరిజన సమాజాలున్నాయి. మన దేశంలోని చాలా రాష్ట్రాలలో ఉండే తెగలు ప్రధానంగా అడవులలో జీవనం కొనసాగిస్తున్నారు. వాళ్ళందరికీ విభిన్న జీవన విధానాలు, భాషలు,

[ Cont .... 3rd

సంస్కృతులు ఉన్నాయి. వాళ్ళ మధ్య కొన్ని తేడాలున్నప్పటికీ వాళ్ళందరిని గిరిజనులు అని ఎందుకంటున్నారు ? వాళ్ళ మధ్య కొన్ని సమాన లక్షణాలు ఉండడం దానికి కారణం.

ఒక తెగలోని సభ్యులందరూ తామంతా ఒకే మూల పురుషుని నుండి వచ్చిన వాళ్ళమని భావిస్తారు. అందువల్ల తెగలోని సభ్యులందరు ఒకరినొకరు బంధువుగా తలుస్తారు.

ప్రశ్న :- తెగలు గురించి వివరించండి.

**(లేదా)**

కోస్తాతీర మైదానంలో ప్రత్యేకించి కృష్ణాజిల్లాలో వరిని విస్తారంగా పండిస్తారు. కృష్ణాజిల్లాలో వరి పంటను ఎక్కువగా పండిస్తారు. ముఖ్యంగా పల్లపు భూములలో వరిని నాటుతారు. వర్షకాల ప్రారంభం అంటే జూన్, జూలై మాసాలలో వరినారు పోస్తారు. తరువాత దాన్ని పొలాలలో నాటుతారు. దీన్ని సాళ్వా అంటారు. డిసెంబర్ నెలలో వేసే వరి పంటను శీతాకాలపు పంట లేదా దాళువ అని అంటారు.

ప్రశ్న :- కృష్ణా జిల్లాలో పండించే వరి పంటను గురించి వివరింపుము.

**III. <u>సమాచార నైపుణ్యాలు :</u> (15 మార్కులు)**

**23. ఈ క్రింది పట్టికను పరిశీలించండి.**

| నేలల రకాలు | వాటి లక్షణాలు |
|---|---|
| 1. పర్వత మృత్తికలు | 1. అధిక హ్యూమస్ |
| 2. ఒండ్రు మృత్తికలు | 2. అధిక పొటాష్, తక్కువ ఫాస్ఫరస్ |
| 3. లాటరైట్ మృత్తికలు | 3. అధిక, ఐరన్, తక్కువ సిలికా |
| 4. నల్లరేగడి మృత్తికలు | 4. అధిక సున్నము మరియు పొటాష్, ఫాస్ఫరస్, నైట్రోజన్‌ల లోపం |
| 5. చౌడు మృత్తికలు | 5. అధిక సున్నం, క్షార లవణాలు ఉంటాయి. |

**ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.** **5 x 2 = 10**

1. అధిక ఐరన్ ఉన్న మృత్తికలు ఏవి ?
2. అధిక సున్నము ఉన్న మృత్తికలు ఏవి ?
3. పర్వత మృత్తికల లక్షణమేమి ?
4. నైట్రోజన్ లోపం ఉన్న నేలలు ఏవి ?
5. క్షార లవణాలు కలిగిన మృత్తికలు ఏవి ?

**24. ఈ క్రింది పేరాను చదవండి.**

16 మహాజనపదాలులో ముఖ్యమైనది 'మగధ' ఒక బలమైన రాజ్యం ఇది గంగా నదికి రెండు వైపులా విస్తరించి ఉంది. నదులు భూములను సారవంతం చేసాయి. గృహపతులు తమ భూములను సులభంగా సాగు చేసుకొనేవారు నదుల మీద సరుకు రవాణా చేసేవారు, సైనికులను తరలించేవారు మగధలోని కొంత ప్రాంతంలో అడవులున్నాయి. ఈ అడవుల నుంచి ఏనుగులను పట్టుకొని యుద్ధాలలో పోరాడటానికి వాటికి శిక్షణ ఇచ్చేవారు.

**[ Turn Over**

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము. **5 x 1 = 5**

1. మొత్తం మహా జనపదాలు ఎన్ని ?
2. మహా జనపదాలులో బలమైన రాజ్యం ఏది ?
3. మగధ రాజ్యం గుండా ప్రవహించు నది ఏది ?
4. నదుల మీద ఏమి రవాణా చేసేవారు ?
5. ఏనుగులకు శిక్షణ ఎందుకు ఇచ్చేవారు ?

**IV. <u>సమకాలీన సామాజిక అంశాలపై ప్రతిస్పందన - ప్రశ్నించడం</u> : (5 మార్కులు)**

25. గోండ్ "పంచ్" (పంచాయితీ)లకు, గణాలకు మధ్యగల పోలికలు, తేడాలు వ్రాయండి.

**(లేదా)**

పెనమకూరు లాంటి మైదాన ప్రాంత గ్రామంలో వ్యవసాయం చేయటంలో కలిగే ఇబ్బందులను పేర్కొనుము.

**V. <u>పటనైపుణ్యాలు</u> : (15 మార్కులు)**

26. ఈ క్రింది పటమును చదివి, క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.



ప్రశ్నలు: **5 x 2 = 10**

1. వినుకొండ ఏ జిల్లాలో ఉంది ?
2. చింతకుంట ఏ జిల్లాలో ఉంది ?
3. చిత్తూరు జిల్లాలో రాతి చిత్ర కళా స్థావరాలు ఎక్కడ ఉన్నాయి ?
4. నెల్లూరు జిల్లాలోని రాతి చిత్ర కళా స్థావరాలు ఎక్కడ ఉన్నాయి.
5. కర్నూలు జిల్లాలోని రాతి చిత్ర కళా స్థావరాలు ఎక్కడ ఉన్నాయి ?

27. మీకివ్వబడిన <u>ప్రపంచ</u> పటంలో ఈ క్రింది వానిని గుర్తించండి. **5 x 1 = 5**

1. ఉత్తర అమెరికా 2. యూరప్ 3. ఆఫ్రికా
4. పసిఫిక్ మహాసముద్రం 5. హిందూ మహాసముద్రం

**VI. <u>ప్రశంస మరియు సున్నితత్వము</u> : (10 మార్కులు)**

28. ప్రతి ఒక్కరు తాము కష్టపడి సంపాదించిన దానిలో కొంత పన్ను చెల్లించాలంటే అది వారి జీవితాలపై ఎలాంటి ప్రభావం చూపుతుంది ?

**(లేదా)**

పోలీసు, న్యాయ వ్యవస్థల ప్రమేయం లేకుండా గోండు పంచాయితీలో తీర్పు చేప్పేవారు. దీనిని మీరు ఏ విధంగా సమర్థిస్తారు ?